
ఈ వారం కథ

# ఒకటే అక్రమ భిన్నం

ఉదయ్



'నువ్వెందుకు మిగిలిన వాళ్లకంటే భిన్నమైన దాని వనుకుంటున్నావు' సుబ్బారావు మొహంలో ఏ భావం కనపించలేదు. ఓ బొమ్మనో, గోడనో చూస్తున్నట్లు సీత కళ్లల్లోకి చూస్తూ మామూలుగా అన్నాడు.

అదో ఇరుకు హోటల్‌లో ఒకా ఇరుకు ఫ్యామిలీ రూమ్.

పేరు కే హోటల్ కానీ వాళ్లకి దానికీ ఇంటికీ ఏం భేదం కనిపించలేదు. అదే ఇరుకు. మళ్లీ వాళ్లవే ముఖాలు ఒకదాని ఎదురుగా ఒకటి. సీతకి ఇపుడు ఏడో నెల. ఇద్దరూ ఓ నాలుగు నెలల నుంచీ రాబోయే పాపాయి భవిష్యత్తు గురించి చర్చించుకొంటున్నారు. ఈ రెండేళ్ల వాళ్ల కబుర్లలో కళ్లల్లో కాపురమున్న కలలన్నీ ఇపుడు ఆ పుట్టబోయే పాపాయి ఆకృతి దాల్చాయి. అమ్మాయా? అబ్బాయా లాటి రొమాంటిక్ చర్చలు కావు వాళ్లవి. పూర్తి ఎకనామిక్స్ రెండు జీతాలు, రెండు జీవితాలూ ఓ రెండు ఇరుకుగదులూ రేపు కళ్లు తెరువబోయే బుజ్జికి ప్రపంచం కావాలి.

రెండు కొత్త వస్తువులొచ్చి పడేసరికి 'వంద' కేవలం వంద రూపాయలు అప్పుచేయాల్సి వచ్చింది.

ఆదివారం సాయంత్రం హోటల్లో కాఫీ తాగడం ఓ అపురూపమయిన వరం వాళ్లకి. పాతిక వారాలు దాన్ని త్యాగం చేద్దామనుకున్నారు వందలోటు పూడ్చు కోడానికి— అప్పుడు సీతకి భయమేసింది.

'జీతం ఏమిటి? జీవితం ఏమిటి?'

సీత ప్రశ్న సుబ్బారావుకి అర్థం కాలేదు. త్యాగం మాట మరిచిపోయి హోటల్లో కూర్చున్నారు.

'జీతం ఏమిటి? జీవితం ఏమిటి?' సీత అడిగింది కిలో మీటర్లు ఆఫీసుకి నడిచివెళ్లి, నడిచి వస్తే సీత బస్సులో వెళ్లినా నడిచి వచ్చేది. వంటచేయాలి కదా అందుకు ఓసారి బస్సెక్కే అవకాశం వచ్చింది సీతకి. డిన్నర్ ఇచ్చినందుకు రోజూ సీత హ్యామర్ పేరుతో సుబ్బారావుని ప్రేమగానే అయినా చిత్రహింసలు పెట్టింది. అది మర్చిపోలేదు. అందుకే ఈసారి భయపడుతూనే—

'మనం మాట్లాడుకోవద్దు నువ్వు మాట్లాడుచాలు' విధేయుడిలా అన్నాడు.

'పోనీ ఇంకో కాఫీ చెబుదామా' జాలిగా మొహం

నవ్వు ఏడుపూ, ప్రేమా ద్వేషం లాటి వ్యతిరేక అర్థాలున్న ద్వంద సమాసాలు వరుసగా గుర్తొచ్చాయి సుబ్బారావుకి.

రెండేళ్ళు—

అసలు కాలం వేగం ఆ లెక్కల గురించి సుబ్బారావుకేం తెలీదు. అయినా రోజులు వేగంగా గడుస్తున్నాయి అని అర్థమయ్యింది. ఇంకా నిన్నకాకమొన్న పెళ్లయినట్లు—

అంతా ఇంకా కళ్లముందే కదులుతోంది.

క్లాస్‌రూం కిటికీలోంచి రెండు జడల్నూ చూస్తూ ప్రేమని కలలు గనడం ఇంకా గుండెల్లోనేవుంది.

ఎప్పుడో హఠాత్తుగా తలపుల్లోకొచ్చి హృదయానికి చిన్నచిన్న షాకులిస్తూనేవుంది.

'సీతకిలాంటి ఫీలింగ్స్ ఏం ఉండవా?'

అసూయ, బాధ ఒకేసారి కలిగాయి సుబ్బారావుకి.

'నా ఎమెండ్‌మెంట్స్ ఏం లేవు. ఆఫీసుకు నడిచి

ఆ ప్రపంచాన్ని నా కళ్లతో చూడమంటున్నాడు సుబ్బారావు.

సిమ్మెంటు దిబ్బ లాగా ఇసుకమేట వేసేసింది. ఆ ఇసుక మేట మీద ఓ పెయింటింగ్, పెన్ రోజుల్ని కాలమ్స్‌లో కొలుచుకుంటూ ఊరగాయసీసాల్ని కంప్యూటర్‌లో లెక్క పెడుతున్న ఇల్లది.

ఓ వంద పేబదులు రెండు నెలల నుంచీ ఆ ఇంటి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసేసింది. ప్రేమమీటర్ రీడింగ్ పడిపోతోంది.

నేరమేంకాదు. ఎంత అన్నీ ఒద్దనుకున్నా రెండేళ్ల నుంచీ ఒకే ఇంట్లో ఉంటున్న వాళ్లిద్దరికీ ఒకళ్లమీద ఒకళ్లకి అధికారం వార్నింగ్ ఇవ్వకుండానే వచ్చేసింది.

'ఇవాళ నాకు సి.ఆఫ్ వంట నే చేస్తాలే' సుబ్బారావు అనగానే ఆనందాన్ని ఓ అద్భుతమైన చిరునవ్వుతో సుబ్బారావుకి అందించి—

"బాక్స్ తెచ్చి పెట్టు ఇవుడు పనేం ఒద్దు హాయిగా కబుర్లాడుకుందాం" అనేస్తుంది సీత.

అది ఇద్దరికీ ఆనందమే, ఇష్టమే, అవసరమే.

సమస్య ఎక్కడ మొదలయ్యిందీ అంటే పాపం సీత

'ఇంత మంచి మొగుడికి' అనుకుని ఆలోచించి ఆలోచించి ఓ వాచి కొని పెట్టింది. కేవలం నూటఏభై రూపాయల పరమచౌకబారు వాచి. అది పెట్టుకుని, చూసుకుని బోల్డు ఆనందపడిపోయి పొటీపడి సీతకో చిరకొన్నాడు.

మిగులూ లోటూ లేని బడ్జెట్ వాళ్లది. హఠాత్తుగా

అర్థం కాలేదు సుబ్బారావుకి కోపం వచ్చింది.

'నువ్వెందుకు మిగిలిన వాళ్లకంటే భిన్నమైన దాని నముకుంటావ్? తిన్నగా అర్థమయ్యేటట్లు మాట్లాడచ్చుకదా' సీతకి జాలేసింది— సుబ్బారావు మీద చాలా ప్రేమేసింది.

'కన్నా మన ప్రేమ ప్రదర్శన ఖరీదు రెండొందల ఏభై. దానికి మనం చెల్లించాల్సిన మూల్యం 25 వారాల మన ఆనందం.

మరి రేపు నా కానుపు కయ్యే ఖర్చులూ, తర్వాత పాపాయి కయ్యేఖర్చులూ... వాటికి డబ్బూ. దానికి మనమేం త్యాగం చేయగలం మనని మనం కాక.

అందుకనీ మనం కొంచెం అంకెలు మాట్లాడుకోవాలన్నమాట సిద్ధమేనా?"

అర్థమయ్యింది సుబ్బారావుకి. కానీ సీతతో లెక్కలు మాట్లాడటం అంటే భయం: ఇంతకు ముందోసారి అయ్యింది అపుడు పెళ్లి లెక్కలు. పెద్దలూ, పందిళ్ళూ లాటి బాదరబందీలేం లేవు వాళ్ల పెళ్లికి. అంకెలెక్కడ మాట్లాడాయంటే ఇద్దరు కలిసి ఉండటానికి ఓ రోజు నిర్ణయించుకున్నాక కొంతమంది మిత్రులకి చెప్పారు. వాళ్లనింటికి రమ్మన్నారు. అది సుబ్బారావుకి కొత్త ఇల్లు. సీత ఓ ఆర్నెల్ల నించీ అక్కడే వుంటోంది.

ఆ వచ్చిన వాళ్లకి 'టీ' చాలంది సీత, కనీసం 'డిన్నర్' అని సుబ్బారావు. అప్పుడు సుబ్బారావు నెగ్గాడు. ఆ గెలుపుశాపం ఆర్నెల ఆ కొత్త దంపతుల చేత పాదయాత్రలు చేయించింది. సుబ్బారావు నాలుగు

పెట్టి వేళాకోళంగా అడిగింది సీత.

ప్రాంప్ట్‌గా రిజెక్ట్ చేశాడు.

'నీ జీతంలో సగం నా జీతంలో సగం ఇంటి ఖర్చులకూ ఇంటద్దెకూ, నీ జీతంలో వందా నా జీతంలో వందా పాపాయి మందులకు. ఇక మిగిలిన నా జీతం పాపాయి చదువుకోసం, భవిష్యత్తుకోసం దాచాలి. మిగిలిన నీ జీతం మనం కట్టాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్స్‌కి సరిపోతుంది సరేనా. ఏవైనా ఎమెండ్‌మెంట్స్ ఉంటే ఇపుడే చెప్పు తర్వాత వచ్చినా కుదరదు' విషయం చెప్పేసింది.

'మరి మనం' బలహీనమైన ప్రశ్న గొంతులోనే ఆగిపోయింది సుబ్బారావుకి.

వెళ్లడం రావడం నా కలవాటే' కోపంగా అన్నాడు.

సీతకి జాలేసింది.

'బుజ్జీ నడకొక్కటే కాదు నాన్నా నీ సిగరెట్లకూ కోతపడింది. సిగరెట్లనేంటిలే మన ప్రతి అడుగుకీ ఇక రేషనింగ్. మనలా ఉద్యోగాలతో బతికేవాళ్లకి జీవితం రెండేళ్లే. కేవలం రెండేళ్లే. ఆ తర్వాత..?' బాధగా నవ్వేసి—

'మిస్టిగ్గా లేదు. మనకో పాప. ఆ పాప మనిద్దరి సొంతం. నిజంగా మిస్టిక్‌గానే ఉంది నాకు. వాడికోసం, ఆ పుట్టే పాపకోసం మనం బాధలని కూడా ఆనందిద్దాం సరేనా.'

సుబ్బారావు మాట్లాడలేదు. రెండు జీతాలూ, రెండు గదులూ వాటిలో రెండు బతుకులూ వీటిలో పుట్టే పాపాయికి కూడా అంకెలు సంకెళ్లవుతాయని అతనికి తెలుసు.

కానీ చెప్పలేదు. చెప్పి సీత ఉత్సాహాన్ని నిరుత్సాహపరిచటం ఇష్టం లేదు. ○

28/4/91